మూడవ సందేశము

## *ఒక్క నూతన పురుషుని యొక్క ఘటకాంశము —*
## *సర్వము–ఇమిడియున్న, విస్తృతియైన క్రీస్తు సంస్కృతిని స్థానభర్తీ చేయుట*

లేఖన పాఠ్యాంశము: కొలొ. 1:15–18, 27; 2:9–10, 16–18; 3:4, 10–11

**I. కొలస్సీ పత్రిక యొక్క లోతుల్లోనికి మనము ప్రవేశించినట్లయితే, మానవీయ సంస్కృతి అను మరుగైయున్న విషయముతో పౌలు ఈ పుస్తకములో వ్యవహరించుచున్నాడని మనము చూస్తాము:**

A. అనాగరికుడు అను మాటను కొలస్సీ 3:11లో పౌలు ఉపయోగించుట ఈ పత్రిక సంస్కృతితో వ్యవహరిస్తుందనే దానికి బలమైన గురుతైయున్నది.

B. మన ఉనికి కొరకు మరియు మన వ్యక్తిత్వమును కాపాడుకొనుట కొరకు మనము అభివృద్ధి చేసుకొన్న ఒక వ్యవస్థీకృత పద్ధతియే సంస్కృతియైయున్నది – ఆది. 4:16–22.

1. సంస్కృతి అనేది ప్రతి మానవ జీవి యొక్క అప్రయత్నమగు జీవనమైయున్నది – ఎఫె. 2:2–3; 4:17.
2. ప్రపంచమంతట ఉన్న ప్రజలందరు వారి సంస్కృతి యొక్క ప్రభావము క్రింద ఉన్నారు.

C. కొలస్సీలో ఉన్న విశ్వాసుల మీద సంస్కృతి ఎలాగైతే బలమైన ప్రభావము చూపిందో, అలాగే నేటి సంస్కృతి కూడా మన మీద బలమైన ప్రభావాన్ని చూపుతుంది. కొల. 2:8–10, 16–18:

1. ఏ సంస్కృతిలో మనము జన్మించామో ఆ సంస్కృతి యొక్క ప్రభావము క్రింద మనము తెలియకనే ఉంటాము; ఈ సంస్కృతి యొక్క మూలకములే మన వ్యక్తిత్వము యొక్క భాగమైయున్నాయి – గల. 4:3, 9; కొల. 2:8, 20.
2. మనము సంఘజీవనములోనికి వచ్చినపుడు, మనతోపాటు మన సంస్కృతిని కూడా తెచ్చియున్నాము, ఈ సంస్కృతి మనము క్రీస్తును ఆస్వాదించుటను మరియు సంఘజీవనమును క్షీణింపజేస్తుంది.
3. సంఘజీవనములో అద్వితీయ మూలకముగానున్న క్రీస్తు చాలా మట్టుకు సంస్కృతి చేత స్థానభర్తీ చేయబడియున్నాడు– 8; 3:11:
   a. తెలిసో, తెలియకనో మనమందరము మన సంస్కృతిని సంపదగా బావిస్తాము అంతేగాక ఆ ప్రత్యేక సంస్కృతికి సంబంధించిన నేపథ్యం మీద ఉన్నత విలువను ఉంచుతాము.
   b. సంఘజీవనములో సంస్కృతి చేత కంటే మరి దేని చేతను క్రీస్తు స్థానభర్తీ చేయబడడు.

**II. సర్వము – ఇమిడియున్న, విస్తృతియైన క్రీస్తు దేవుని ప్రణాళికలో సమస్తమైయున్నాడని కొలస్సీ పత్రిక బయలుపరచుచున్నది – 1:15–18,27:**

A. మనకు సమస్తమైయున్న ఈ అద్భుతమైన క్రీస్తును గూర్చిన స్పష్టమైన దర్శనము మనకు అవసరము.

B. క్రీస్తును అనుభవించుట మరియు సంఘజీవనము మీద సంస్కృతికి ఉన్న ప్రభావము అటువంటి దర్శనము ద్వారా నిర్మూలము చేయబడుతుంది, అప్పుడు ఒక సంస్కృతికి చెందిన వ్యక్తులుగా ఉండుటకు బదులు, క్రీస్తుతో ఆక్రమించబడిన, సంపాదించు కొనబడిన మరియు సంఘటితము చేయబడిన ప్రజలుగా మనముందుము. – 3:11.

**III. అన్నిటాప్రాముఖ్యతగలవాడు, సర్వము – ఇమిడియున్నవాడు, విస్తృతియైన వాడగు క్రీస్తు మన జీవముగాను మరియు ఒక్క నూతన పురుషుని యొక్క ఘటకాంశము గాను ఉన్నాడు – 4, 10–11:**

A. నూతన పురుషునిగానున్న సంఘము యొక్క ఘటకాంశము క్రీస్తు, క్రీస్తు మాత్రమే; సంఘము యొక్క మూలాంశము సర్వము – ఇమిడియున్న, విస్తృతియైన క్రీస్తు గాక ఇంకేమియు కాదు – 1:15–18; 2:9–10.

B. మన జీవముగాను మరియు ఒక్క నూతన పురుషుని యొక్క ఘటకాంశముగాను ఉన్న సర్వము – ఇమిడియున్న, విస్తృతియైన క్రీస్తు తనతోనే మన సంస్కృతిని స్థానభర్తీ చేయును.

C. ఒక్క నూతన పురుషుని యొక్క మూలాంశముగా మరియు ఘటకాంశముగా మనము ఆయనను అనుభవించుటయే మన పాలిభాగముగా క్రీస్తును ఆస్వాదించుట యొక్క ఫలితార్థమైయున్నది, తుదకు మనము ఆస్వాదించు క్రీస్తే ఒక్క నూతన పురుషుని యొక్క ఘటకాంశముగా అగును – 1:12; 3:11

D. కొలస్సీ 3:11 ప్రకారము, వివిధ సంస్కృతిపరమైన వైవిధ్యములు కొనసాగుచూ ఉండే అవకాశము లేదు:

1. ఒక్క నూతన పురుషునిలో సంస్కృతి పరమైన వైవిధ్యములు లేవు, ఎందుకనగా నూతన పురుషుని యొక్క ప్రతి భాగము క్రీస్తుతో సంఘటితము చేయబడి యుంటుంది – 11వ
2. నూతన పురుషునిగానున్న సంఘములో ప్రాంతీయ పరమైన, సంస్కృతి పరమైన, జాతీయ పరమైన ప్రత్యేకతలకు ఏ అవకాశము లేదు అంతేగాక ఏ జాతికి, ఏ దేశస్థునికి, ఏ సంస్కృతి గలవానికి స్థలము లేదు.

E. ఒక్క నూతన పురుషుని యొక్క అద్వితీయ ఘటకాంశము క్రీస్తు అయ్యున్నందున, ఈ ఒక్క నూతన పురుషుని యొక్క భాగముగా ఉన్న విశ్వాసుల మధ్యలో ఏ వ్యత్యాసములు ఉండకూడదు, అలాగే సంఘముల మధ్య సయితం ఎటువంటి వ్యత్యాసములు ఉండకూడదు – 1 కొరి. 4:17; ప్రక. 1:12, 20; 22:16

**IV. నూతన పురుషుని యొక్క ఘటకాంశముగా, క్రీస్తే అందరూ మరియు అందరిలో ఉన్నవాడు; సభ్యులందరు క్రీస్తే మరియు ఆయనే అందరిలోనూ ఉన్నవాడు – కొలొ. 3:11:**

A. సంఘములో నూతన పురుషునిగా క్రీస్తే అందరూ మరియు అందరిలో ఉన్నవాడు కూడా ఆయనే – 1:27; 3:11.

B. ఒకవైపు, నూతనపురుషునిలో ఏ స్వాభావిక వ్యక్తికి స్థానము లేదు, ఎందుకంటే క్రీస్తే అందరు అయ్యున్నాడు.

C. మరొకవైపు, అందరిలోనూ క్రీస్తు ఉన్నాడన్న సత్యం సూచించేదేంటంటే, ఇంకను సభ్యులు ఉండడాన్ని కొనసాగిస్తున్నారు, క్రీస్తు లేకుండా కాదు గానీ అంతర్వసించు క్రీస్తును కలిగియున్నవారిగా ఉన్నారు – 1:27.

D. మన జీవముగా మరియు ఘటకాంశముగా క్రీస్తునెప్పుడైతే తీసుకుంటామో, అప్పుడు మన ఆంతర్యపు లోతుల్లో క్రీస్తుతో ఒక్కటైయున్నామని మరియు క్రీసు మనలో ఉన్నాడనే స్పృహను కలిగియుంటాము అదే సమయములో క్రీస్తు మనలో ఉన్నాడనే మరింత లోతైన ఆంతర్యపు స్పృహను కలిగియుంటాము – 3:4.

E. సంఘములో నూతన పురుషునిగా క్రీస్తే సమస్తము; ఇది తెలియచేసేదేంటంటే, విశ్వాసులందరూ తప్పక క్రీస్తుతో సంఘటిత పర్చబడాలి – 1:15–18; 2:16–17; 3:4, 10:11:

1. మనము తప్పక క్రీస్తుచేత వ్యాపించబడాలి, క్రీస్తుచేత నింపబడాలి, మరియు మన వ్యక్తిత్వములోనికి జీవపరంగా క్రీస్తు కార్యకారకమవ్వాలి – గలతీ. 4:19; ఎఫెసీ. 3:17a.
2. క్రమక్రమంగా, మనము క్రీస్తు చేత స్థానభర్తీ చేయబడతాము, మరియు అప్పుడు, వాస్తవికతలో, క్రీస్తే అందరూ మరియు అందరిలో ఉన్నవాడుగా ఉంటాడు; నూతన పురుషుని యొక్క ప్రతీభాగమూ ఆయనే అగును – కొలొస్సీ. 3:11b.

F. నూతన పురుషుడు క్రీస్తు మన స్వాభావిక వైవిధ్యాలన్నీ తొలగిపోయేవరకు మరియు అందరూ క్రీస్తు చేత సంఘటితపరచ బడేంతవరకు పరిశుద్ధులందరిలోనికి వ్యాపించును మరియు స్థానభర్తీ చేయును – గలతీ. 4:19; ఎఫెసీ. 3:17a; కొలొస్సీ. 1:27.

G. సర్వము–ఇమిడియున్న, విస్తృతియైన క్రీస్తు యొక్క దర్శనంతోపాటు, చాలినంత క్రీస్తు యొక్క అనుభవాన్ని మనము కలిగియుంటే, మన మధ్యలో ఆచరణీయమైన మార్గములో ఒక్క నూతనపురుషుడు కనిపించును మరియు నూతన పురుషుని జీవమును మనము గ్రహిస్తాము – 3:10–17; ఫిలేమోను. 10–16.

H. క్రీస్తే పరిశుద్ధులందరియొక్క జీవనమైతే, అప్పుడు ఆయన మాత్రమే నూతన పురుషునిలో ఉంటాడు, మరియు పరిశుద్ధులందరూ, వారు ఏ దేశమైనప్పటికీ, వారు క్రీస్తును జీవిస్తారు; అప్పుడు క్రీస్తు నూతన పురుషుని యొక్క అన్ని అవయవాలలోను (సభ్యులందరిలోనూ) వాస్తవికమైన మరియు ఆచరణీయమైన రీతిలో ఉండును – కొలొస్సీ. 3:11; ఫిలేమోను. 1:21a .

**V. నూతనయెరూషలేము ఒక్క నూతనపురుషునియొక్క అంతిమ పరిణితియైయున్నది – ఎఫెసీ. 2:15–16; 4:24; కొలొస్సీ. 3:10–11; ప్రక. 21:2, 9–10:**

A. మనమెప్పుడైతే నూతన యెరూషలేముగా అవుతామో, అప్పుడు మనము సార్వత్రికమైన ఒక్క నూతనపురుషుని జీవాన్ని ఆస్వాదిస్తాము.

B. మనము సర్వము–ఇమిడియున్న, విస్తృతిగానున్న క్రీస్తును మన సంస్కృతిని స్థానభర్తీ చేయుటకు, ఆయనతోనే మనల్ని సంఘటిత పర్చబడడానికి మరియు మనందరినీ వాస్తవికతలో మరియు ఆచరణీయతలో ఒక్క నూతనపురుషునిలో భాగము చేయుటకు అనుమతించుట ద్వారా, ఈ ఆస్వాదన యొక్క మున్రుచిని నేడు మనము కలిగియుండ వచ్చును – కొలొస్సీ. 1:27; 2:10; 3:4, 10–11.

© 2020 Living Stream Ministry